ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-3, (July-Sept), 2025

# తెలుగు సాహిత్యంలో జాతీయోద్యమ ప్రతిధ్వనులు: ఒక చారిత్రక సామాజిక విశ్లేషణ

**డా. గరికపాటి హరిబాబు,**
తెలుగుశాఖాధ్యక్షులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రావులపాలెం,
డా. బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా.

**Article Received:** 28/08/2025; **Article Accepted:** 27/09/2025; **Published Online:** 28/09/2025
DOI:10.53414/Sahithyatharangini.2025.23115

**పరిశోధనా సారాంశం:**

భారత స్వాతంత్ర్య సంగ్రామంలో తెలుగు సాహిత్యం వహించిన పాత్ర అద్వితీయమైనది. అక్షరాన్ని ఆయుధంగా మలచుకున్న కవులు ప్రజా బాహుళ్యాన్ని ఉర్రూతలూగించారు. ఈ పత్రం ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకు వ్యాపించిన జాతీయోద్యమ కవిత్వంలోని తిరుగుబాటు చైతన్యాన్ని, ఆనాటి సామాజిక పరిస్థితులను, కవుల రచనల ద్వారా వచ్చిన మార్పును సమగ్రంగా చర్చిస్తుంది.

**ఉపోద్ఘాతం :**

ప్రపంచ చరిత్రలో పౌరహక్కుల గురించి మాట్లాడేటప్పుడు మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ మాటలు ఎప్పుడూ ముందుంటాయి. "పీడకులు ఎప్పుడూ స్వచ్ఛందంగా స్వేచ్ఛను ప్రసాదించరు. పీడితులే దాన్ని పోరాడి సాధించుకోవాలి" (King, M. L. Jr., 1963, p. 6). ఆయన ఈ మాట చెప్పడానికి కొన్ని శతాబ్దాల ముందే భారతీయులు అవిశ్రాంత అహింసా పోరాటంతో స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను సముపార్జించుకునే దిశగా అడుగులు వేశారు. అలా ప్రపంచానికి ఒక కొత్త పోరాట పంథాను పరిచయం చేశారు. ఈ మహోత్తర ఘట్టంలో తెలుగునాట ఉన్న అక్షర సైనికులందరూ జాతీయోద్యమ సైనికులుగా మారారు. వీరి మాటలు, పాటలు స్వతంత్ర ఉద్యమాన్ని నగరాల నుంచి పల్లెలకు విస్తరింపజేశాయి. అంగ, వంగ, కళింగ, కాశ్మీరాది షణ్ణవ దేశాలుగా విడిపోయి ఉన్న మనుగడ సాగిస్తున్న భారతభూమిని ఒకే దేశంగా రూపుదిద్దుకోవడానికి ఈ జాతీయోద్యమం కారణమైంది. మతం, కులం, ప్రాంతం, భాష అనే భేదం లేకుండా "మనమంతా భారతీయులం" అనే భావన ఏర్పడటానికి ఈ సాహిత్యం ఎంతగానో దోహదపడింది.

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-3, (July-Sept), 2025

**వందేమాతరం ఉద్యమం - చిలకమర్తి వారి ఆశుకవితా ప్రభంజనం :**

1905లో బెంగాల్ విభజనతో మొదలైన వందేమాతరం ఉద్యమంలో కళలు పేడెక్కాయి. సాహిత్యం ద్వారా, అన్ని రకాల ప్రక్రియల ద్వారా జాతీయోద్యమ భావాలను వెదజల్లసాగారు కవులంతా. సూరత్ కాంగ్రెస్ మహాసభలో (1907) బాల గంగాధర్ తిలక్ "స్వరాజ్యం నా జన్మహక్కు" అంటూ సమరశంఖాన్ని పూరించి జాతిలో రజోత్సవాన్ని నింపారు. ఇక్కడి నుండి జాతీయోద్యమ సాహిత్యం వెల్లువలా వచ్చింది. ఈ క్రమంలో ఉపన్యాస కేసరి బిపిన్ చంద్రపాల్ తెల్లదొరలకు వ్యతిరేకంగా ఉపన్యాసాలతో యువకులను ఉడికిస్తూ ఆడే ఎడారి రాజమహేంద్రవరం చేరుకున్నారు. అక్కడ ఆయన ఉపన్యాసాలకు అనువాదకులుగా వ్యవహరించిన చిలకమర్తి లక్ష్మీనరసింహం పంతులు గారు, ఆ సభలో ఆశువుగా చెప్పిన పద్యం ఇప్పటికీ చరిత్రలో నిలిచిపోయింది.

"భరతఖండంబు చక్కని పాడియావు
హిందువులు లేగదూడలై ఏడ్చుచుండ
తెల్లవారను గడుసరి గొల్లవారు
పితుకుచున్నారు మూతులు బిగియగట్టి" (చిలకమర్తి, 1944, పేజీ. 148) అంటూ సాగిన

ఈ పద్యం నాటి బ్రిటీష్ వారి దోపిడీ విధానాన్ని ఎండగట్టింది. హిందువులు లేగదూడలై ఏడుస్తుంటే, తెల్లవారనే గొల్లవారు నోర్లు కట్టేసి పాలు పితుకుతున్నారని చెప్పడం ద్వారా దేశ సంపద ఎలా కొల్లగొట్టబడుతుందో సామాన్యుడికి కూడా అర్థమయ్యేలా చిలకమర్తి వివరించారు. ఈ ప్రబోధ గీతం ఎవరు రాశారో తెలియదు కానీ, స్వాతంత్ర్య ఉద్యమంలో ఎందరో లాఠీ దెబ్బలను రుచి చూశారు. బూట్ల కాళ్లతో తన్నినా, తుపాకీ మడమలతో బాదినా, జైలులోకి తోసినా ఎవ్వరూ వెనుకంజ వేయలేదు. పైగా ఉద్యమం మరింత వ్యాపించింది. ఆంధ్రదేశంలో కూడా నిరసన ఉద్యమం వెల్లువికింది. అప్పుడు చిలకమర్తి గారు స్పందించి, జైలు జీవితాన్ని వర్ణిస్తూ రాసిన పద్యాలలో మణిపూస లాంటి పద్యం ఒకటి ఉంది.

"చెరసాలల్ వృదు చంద్రశాల లెయగున్
చేదోయి గీలించున య్యరదండల్ విరిదండలయ్యెడున్
హేయంబైన చోడంబులే పరమాన్నంబగు

మోటు కంబటులు దాల్పన్నట్టు సెల్లాలగున్
స్థిరుడై యే నరుడాత్మ దేశమును భక్తింగొల్చు నవ్వానికిన్" (చిలకమర్తి, 1944, పేజీ. 152)

దేశభక్తి ఉన్నవాడికి జైలు గది కూడా విలాసవంతమైన మేడలా కనిపిస్తుందని, సంకెళ్లు పూలదండలవుతాయని చెప్పి ఉద్యమకారుల్లో ధైర్యాన్ని నూరిపోశారు.

**గరిమెళ్ళ వారి నిప్పుకణిక - మా కొద్దీ తెల్ల దొరతనము :**

తెలుగులో జాతీయోద్యమ కవిత్వం అనగానే గరిమెళ్ళ సత్యనారాయణ గారిని ప్రత్యేకంగా స్మరించాల్సి ఉంటుంది. కళింగాంధ్రం శ్రీకాకుళం మండలంలోని నరసన్నపేట తాలూకా గోనెపాడు గ్రామం శివారు ప్రియాగ్రహారంలో జన్మించిన జాతీయకవి, సార్వభౌముడు గరిమెళ్ళ. తన యావజ్జీవితాన్ని దేశానికి ధారపోసిన ధీరుడు, వీరుడు. తమిళ జాతీయకవి సుబ్రహ్మణ్య భారతితో సమానుడైన గరిమెళ్ళ రచించిన ఈ క్రింది గేయం జనాన్ని ఉద్రూతలూగించింది. పిడికిలి బిగించేలా చేసింది. ప్రతి ఇంటా మంత్రంలా జపించింది. తెల్లదొరల గుండెల్లో గుబులు పుట్టించిన, తెలుగు వారిని జాగృతిపరచిన వీరరస ప్రధానమైన గేయం ఇది.

"మా కొద్దీ తెల్ల దొరతనము - దేవ
మా ప్రాణాలపై పొంచి మానాలు హరియించే...
పన్నెండు దేశాలు - పండుచున్నా గాని
పట్టెడన్నమే లోపమండి... ఉప్పుముట్టుకుంటే దోషమండి
నోట మట్టి కొట్టి పోతాడండి" (గరిమెళ్ళ, 1921, పేజీ. 5) అంటూ సాగే సుమారు 120 పంక్తుల ఈ గేయంలో తెల్లదొరల అకృత్యాలు, భారతీయుల కడగండ్లు కళ్లకు కట్టినట్లు ఉంటాయి. 1921లో విజయవాడ కాంగ్రెస్ సభల సమయంలో ఈ పాట ఒక ప్రభంజనంలా మారింది. బ్రిటీష్ వారు పండించే పంటలో పట్టెడన్నం కూడా భారతీయులకు దక్కనివ్వలేదని, చివరకు ఉప్పు ముట్టుకున్నా శిక్షలేస్తున్నారని గరిమెళ్ళ వారు ఇందులో ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే "నూట నలుబది నాలుగు నోటికి తగిలించి మాట్లాడవద్దంటాడు" అంటూ 144 సెక్షన్ ద్వారా భావ ప్రకటనా స్వేచ్ఛను ఎలా హరిస్తున్నారో ఇందులో వివరించారు.

**రాయప్రోలు, మంగిపూడి మరియు ఇతర కవుల చైతన్యం :**

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-3, (July-Sept), 2025

భావకవులు కేవలం ప్రేమకవిత్వాన్ని మాత్రమే రాయలేదు. జాతీయాభిమానం, ఆంధ్రాభిమానంతో దేశభక్తి కవిత్వం రాశారు. రాయప్రోలు సుబ్బారావు గారు భావకవిత్వానికి నాందిపలికిన వారు. ఆయన దేశ గత వైభవాన్ని కీర్తిస్తూ ఇలా రాశారు.

"శ్రీలు పొంగిన జీవగడ్డయి
పాలు పారిన భాగ్యసీమయి
వరలినది యీ భరతఖండము
భక్తిపాడర తమ్ముడా!" (రాయప్రోలు, 1913, పేజీ. 12) అలాగే మంగిపూడి వెంకటశర్మ గారు స్వాతంత్ర్యం లేని బతుకు వ్యర్థమని, బానిసత్వంలో ఉండే సుఖం కంటే స్వేచ్ఛలో ఉండే కష్టం మిన్న అని చాటిచెప్పారు.

"పరతంత్ర సౌఖ్యహరము
పరతంత్రత ప్రాణమాన
భంగకరంబున్... నరకమువలె
భారతమాత న్యాయనమేత" (మంగిపూడి, 1910, పేజీ. 45) జాతీయోద్యమ ప్రభావంతో తెలుగులో ఉత్తమకావ్యాలు వెలువడ్డాయి. తుమ్మల వారి "ధర్మజ్యోతి, ఆత్మార్పణ" కావ్యాలు, విశ్వనాథ వారి "ఝాన్సీరాణి", ముదిగొండ వీరభద్రమూర్తిగారి "భారత స్వాతంత్ర సంగ్రామము", దర్భాక రాజశేఖర శతావధానిగారి "రాణా ప్రతాపసింహ చరిత్ర", గడియారం శేషశాస్త్రి గారి "శివభారతం", కరుణశ్రీ గారి "విజయశ్రీ" వంటి రచనలు ప్రజల్లో దేశభక్తిని పెంపొందించాయి. అభ్యుదయ కవులు సమాజం కోసం కవిత్వం సృష్టించాలని పిలుపునిచ్చారు. ప్రగతిశీలత్వమే కవితారచన లక్ష్యం కావాలన్నారు.

భారతదేశంలోనే కాదు, ఎక్కడ పీడన ఉన్నా, బానిసత్వం ఉన్నా అది అంతం కావాలని పిలుపునిచ్చారు. తెల్లదొరలపై తిరుగుబాటు అభ్యుదయ కవుల భావాలకు శక్తినిచ్చింది. శ్రీశ్రీ రాసిన "మరో ప్రపంచం" సామ్యవాద ప్రభోదానికి నాంది పలికింది. శాంతిని కోరుతూనే శ్రీశ్రీ జనవళి స్వేచ్ఛను, సమానత్వాన్ని ఆశించాడు. దాశరథి "అగ్నిధార" ద్వారా స్వాతంత్ర్య దీక్షను చాటారు. లాఠీ దెబ్బల నుంచి అండమాన్ చీకటికొట్ల వరకు దారుణను భావాల వరకు అన్నింటినీ పంటి బిగువున భరించిన త్యాగధనులన్నారు. వాళ్ళ స్ఫూర్తితో పోరాటంలో భాగస్వామ్యులవుతూనే, తమ సృజనాత్మక

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-3, (July-Sept), 2025

ప్రయత్నాలతో సామాన్యులను ఉద్యమోన్ముఖులను చేసిన గాయకులందరూ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడ్డవారే.

**ఆధార గ్రంథ పట్టిక :**

1. చిలకమర్తి లక్ష్మీనరసింహం (1944). స్వీయ చరిత్రము. రాజమండ్రి: చిలకమర్తి ప్రచురణలు.
2. గరిమెళ్ళ సత్యనారాయణ (1921). స్వరాజ్య గీతాలు. మద్రాసు: మాతృసేవా పబ్లికేషన్స్.
3. రాయప్రోలు సుబ్బారావు (1913). ఆంధ్రావళి. మద్రాసు: వావిళ్ళ రామస్వామి శాస్త్రులు & సన్స్.
4. మంగిపూడి వెంకటశర్మ (1910). నిరుద్ధ భారతము. మద్రాసు: విజ్ఞాన చంద్రికా మండలి.
5. ఆరుద్ర (1990). సమగ్ర ఆంధ్ర సాహిత్యం (సంపుటం 12). హైదరాబాద్: ప్రజాశక్తి బుక్ హౌస్.